www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలి :



3

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 276 | శనివారం | 08- 03 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## సీఎంలకు లేఖ



**తొలిఅడుగు,** న్యూఢిల్లీ : వచ్చే ఏడాది లోక్‌సభ పునర్విభజన జరగనుంది. అలాంటి వేళ తమిళనాడు సీఎం, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులోభాగంగా నియోజకవర్గాల పునర్విభజనపై జేఏసీ ఏర్పాటు చేయాలని ఆయన భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై వివిధ రాష్ట్ర ముఖ్యమంత్రులు, మాజీ

2

### భవనంపై నుంచి దూకి

## ఐఎఫ్ఎస్ అధికారి సూసైడ్



**తొలిఅడుగు,** న్యూఢిల్లీ : ఇండియన్ ఫారెన్ సర్వీసు అధికారి ఒకరు భవనంపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సంచలనమైంది. సెంట్రల్ ఢిల్లీలోని చాణక్యపురి ప్రాంతంలో శుక్రవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. మృతుని విదేశాంగ శాఖకు చెందిన అధికారి జితేంద్ర రావత్ (42)గా గుర్తించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఇది ఆత్మహత్యా ఘటనగా అనుమానిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన ఎలాంటి సూసైట్ నోట్ లభించలేదని ఢిల్లీ పోలీసులు తెలిపారు.
సంఘటన వివరాల ప్రకారం, విదేశాంగ శాఖకు చెందిన రెసిడెన్షియల్ సొసైటీలోని నాలుగో అంతస్తు భవనంలో రావత్ తన తల్లితో పాటు

2

### ఎమ్మెల్సీ అభ్యర్థిగా

## నాగబాబు నామినేషన్

బలపరిచిన మంత్రి నారా లోకేష్



**తొలిఅడుగు,** అమరావతి : ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా కొణిదల నాగబాబు నామినేషన్ దాఖలు చేశారు. ఈరోజు (శుక్రవారం) ఏపీ అసెంబ్లీలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి వనితారాణికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. నాగబాబు అభ్యర్థిత్వాన్ని మంత్రి నారా లోకేష్ బలపరిచారు. నాగబాబు

2

### ఏపీ ప్రభుత్వం

## కీలక ప్రకటన



**తొలిఅడుగు,** అమరావతి : విలేజ్ హెల్త్ క్లినిక్, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లపై శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సమాధానం ఇచ్చారు. 2017లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లను కేంద్ర ప్రభుత్వం

2

### ఎమ్మెల్యేలకు కేసీఆర్


## దిశానిర్దేశం



**తొలిఅడుగు,** హైదరాబాద్ : ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ సమావేశం అయ్యారు. సహావేశానికి కేటీఆర్, హరీష్, కవిత, పద్మారావు హాజరయ్యారు. నిరంజన్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీశ్వర్ రెడ్డి, పువ్వాడ అజయ్ కూడా కేసీఆర్‌తో భేటీ

2

## బీఎడ్ పరీక్ష పేపర్ లీక్




**తొలిఅడుగు,,** అమరావతి : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో నిర్వహిస్తున్న బీఎడ్ ప్రశ్నపత్రం లీక్ అయింది. ఈ పరీక్ష ప్రారంభానికి అరగంట ముందు ఈ ప్రశ్న పత్రం సోషల్ మీడియాలో వైరల్ అయింది. గుంటూరు జిల్లాలోని ఓ కళాశాల

2

## హిందీ జాతీయ భాష కాదు..

# బలవంతంగా రుద్దొద్దు

- ఎన్నికల్లో తక్కువ సీట్లు ఇచ్చిందని మోదీ ప్రతీకారం
- ప్రాతినిధ్యం తగ్గించేందుకు పునర్విభజన ఆయుధం
- అఖిలపక్ష సమావేశం ఎందుకు నిర్వహించడం లేదు?
- 1971 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేపట్టాలి
- దేశంలో రెండోస్థానంలో ఉన్న తెలుగుకు ప్రాధాన్యమేదీ?
- ఒలింపిక్స్‌కు అహ్మదాబాద్ కంటే హైదరాబాద్ ఉత్తమం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**తొలిఅడుగు,** న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల్లో తక్కువ సీట్లు ఇచ్చిన దక్షిణాదిపై ప్రతీకారం తీర్చుకునేందుకు బీజేపీ నియోజకవర్గాల పునర్విభజన చేపడుతోందని, దక్షిణాది ప్రాతినిధ్యాన్ని తగ్గించేందుకు ప్రయత్నిస్తోందని, ఇందుకు నియోజకవర్గాల పునర్విభజన అనే ఆయుధాన్ని ఎంచుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేంద్రం ఆదేశాల మేరకు కుటుంబ నియంత్రణను తాము సమగ్రంగా అమలు చేసినందుకు మూల్యం చెల్లించాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. పునర్విభజనతో దక్షిణాది మాత్రమే కాకుండా పంజాబ్ వంటి రాష్ట్రాలు కూడా నష్టపోతాయని, రాజస్థాన్, బిహార్, యూపీ వంటి బీమారు రాష్ట్రాలు ఎక్కువ ప్రయోజనాలు పొందుతాయని తెలిపారు. దక్షిణాది ప్రాతినిధ్యాన్ని తగ్గించేందుకే పునర్విభజన చేస్తున్నారన్నారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేస్తే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందని, ప్రో రేటా ప్రకారం చేసినా ఇదే పరిస్థితి నెలకొంటుందని వివరించారు. "ఉదాహరణకు ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో ప్రస్తుతం 80 సీట్లు ఉన్నాయి. ప్రో రేటా ప్రకారం 50 శాతం సీట్లు పెంచాలని అనుకుంటే అక్కడ 120కి పెరుగుతాయి. అదే సమయంలో, తమిళనాడులో ప్రస్తుతం 39 సీట్లున్నాయి. అక్కడ 50 శాతం చొప్పున పెంచితే 60 సీట్లు అవుతాయి. ప్రస్తుతం ఆ రెండు రాష్ట్రాల్లోని అసెంబ్లీ సీట్ల మధ్య తేడా 40 మాత్రమే. కానీ, ప్రో రేటా ప్రకారం సీట్లను పెంచితే ఈ తేడా ఏకంగా 60కి చేరుతుంది. ఒక్క రాష్ట్రంలోనే ఇంత తేడా ఉంటే.. మిగతా రాష్ట్రాల పరిస్థితి ఏమిటి?" అని ప్రశ్నించారు. దక్షిణాదిలో ప్రస్తుతం 126 లోక్‌సభ సీట్లు ఉన్నాయని, ఇక్కడ 50 శాతం పెంచితే గరిష్ఠంగా 62 పెరుగుతాయని.. మొత్తంమీద 185 సీట్లకు దాటదని వివరించారు. దక్షిణాదిలో బీజేపీకి తగిన ప్రాతినిధ్యం లేదని, మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినా ఆ పార్టీకి వచ్చిన 240 సీట్లలో ఇక్కడ గెలిచింది కేవలం 29 సీట్లు మాత్రమేనని గుర్తు చేశారు. అందుకే ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తోందని

2

## విద్యార్థులకు గుడ్‌న్యూస్



**తొలిఅడుగు,** అమరావతి : విద్యార్థులు వేసవి సెలవుల కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ నెలలో ఒంటిపూట బడులు ప్రారంభం కానుండగా, వచ్చే నెల నుంచి వేసవి సెలవులు ఉండనున్నాయి. వెలువడుతున్న వివిధ నివేదికల ప్రకారం.. సుమారు 45 రోజులకు పైగా పాఠశాలలు మూసి ఉంటాయి. అయితే ఏపీలో ఏప్రిల్ 24 నుంచి విద్యార్థులకు వేసవి సెలవులు ఉండనున్నాయి. తిరిగి జూన్ 12 నుంచి తరగతులు ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన విద్యా క్యాలెండర్ ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా

2


## పోసానికి గుడ్ న్యూస్ కానీ..



**తొలిఅడుగు,** అమరావతి : టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులపై తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన ప్రముఖ నటుడు పోసాని కృష్ణ మురళికి బెయిల్ మంజూరు అయింది. ఈ కేసులో ఉమ్మడి కడప జిల్లాలోని ఓబులరెడ్డి పల్లె పోలీస్ స్టేషన్‌లో నమోదు అయిన కేసులో మొబైల్ కోర్టు పోసానికి బెయిల్ మంజూరు

2

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ట్విస్ట్



**తొలిఅడుగు,** హైదరాబాద్ : తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ట్విస్ట్ చోటు చేసుకుంది. కీలక నిందితులుగా ఉన్న మాజీ ఎస్ఐబీ చీఫ్‌గా పని చేసిన ప్రభాకర్ రావు, ఒక మీడియా సంస్థ అధినేత శ్రవణ్ కుమార్ అమెరికా నుంచి మరో

2

### తెలంగాణలో 21 మంది

## ఐపీఎస్‌ల బదిలీలు




**తొలిఅడుగు,** హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్ అధికారులకు స్థాన చలనం కలిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బదిలీ ఐన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు ఉన్నారు. ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలకు సైతం స్థాన చలనం కల్పించారు. మిగిలిన 14 మంది ఎస్పీలను కూడా బదిలీ చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలంను నియమించారు.

# సీఎంలకు లేఖ

మొదటిపేజీ తరువాయి

సీఎంలకు సీఎం స్టాలిన్ శుక్రవారం లేఖ రాశారు. ఈ జేఏసీలో తమ పార్టీ అభ్యర్థులను సూచించాలని ఆ లేఖలో సీఎంలు, మాజీ సీఎంలకు ఆయన సూచించారు. అలాగే మార్చి 22 వ తేదీ చెన్నయిలో ఈ జేఏసీ తొలి సమావేశం జరగనుందని ఆ లేఖలో సీఎం స్టాలిన్ స్పష్టం చేశారు. అదే విధంగా ఈ సమావేశానికి హాజరు కావాలని ఆ లేఖలో వారికి సీఎం స్టాలిన్ విజ్ఞప్తి చేశారు. ఏపీ, తెలంగాణ, కేరళ, కర్నాటక, పశ్చిమబెంగాల్, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులకు ఆయన ఈ లేఖలు రాశారు. లోక్‌సభ స్థానాల పునర్విభజనతో దక్షిణాదిలో ఆ స్థానాల సంఖ్య తగ్గనున్నాయని.. అలాగే ఉత్తరాధిలో వాటి సంఖ్య గణనీయంగా పెరగనున్నాయంటూ ఓ ప్రచారం అయితే వాడి వేడిగా సాగుతోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మరోవైపు తమిళనాడులో ప్రస్తుతం 39 లోక్‌సభ స్థానాలు ఉన్నాయని.. పునర్విభజన అనంతరం వాటి సంఖ్య 31కి చేరుతోందంటూ సీఎం స్టాలిన్ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ క్రమంలో తమిళనాడు 8 లోక్ స్థానాలను0 కొల్పోనుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందులోభాగంగా మార్చి తొలి వారంలో ఈ అంశంపై చర్చించేందుకు చెన్నయిలో అఖిల పక్ష సమావేశాన్ని ఆయన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలు హాజరయ్యాయి. కానీ బీజేపీ మాత్రం ఈ సమావేశానికి డుమ్మా కొట్టిన విషయం విధితమే. ఇంకోవైపు సీఎం స్టాలిన్ చేసిన ఈ కీలక వ్యాఖ్యల నేపథ్యంలో ఆ మరునాడే కోయంబత్తురు పర్యటనకు వచ్చిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. పునర్విభజన అనంతరం దేశంలోని దక్షిణాది రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాల సంఖ్య తగ్గించే ప్రయత్నం అయితే ఏమీ జరగదని ఆయన కుండబద్దలు కొట్టారు. అంతేకాదు.. ప్రధాని మోదీ సైతం ఇదే అంశాన్ని పార్లమెంట్ సాక్షిగా ప్రకటన చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదీకాక మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలంటూ విభజించే ప్రయత్నం చేస్తుందంటూ గత కొద్ది రోజులుగా ఓ వాదన సాగుతోంది. అంతేకాకుండా.. ఉత్తరాదిలో లోక్ సభ స్థానాలను పెంచడం ద్వారా.. దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యతను తగ్గించే ప్రయత్నం చేస్తుందనే విమర్శలు సైతం వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం ఏంకే స్టాలిన్ ఈ కీలక నిర్ణయం తీసుకున్నారనే

# భవనంపై నుంచి దూకి ఐఎఫ్ఎస్ అధికారి సూసైడ్

మొదటిపేజీ తరువాయి

ఉంటున్నారు. ఆయన భార్యాపిల్లలు డెహ్రాడూన్ వెళ్లారు. ఉదయం 6 గంటల ప్రాంతంలో తమకు సమాచారం అందడంతో ఘనటా స్థలికి చేరుకున్నామని, డిప్రెషన్ కారణంగానే ఆయన ఆత్మహత్యకు పాల్పడినట్టు అనుమానిస్తున్నమని అధికారులు చెప్పారు. కాగా, విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో రావత్ మృతిని ధ్రువీకరించింది. ఈ క్లిష్ట సమయలో ఆయన కుటుంబానికి అన్నిరకాలుగా సాయం అందిస్తామని, కేసు విచారణలో ఢిల్లీ పోలీసులతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపింది. బాధిత కుటుంబ గోప్యత దృష్ట్యా మరిన్ని వివరాలు వెల్లడించేందుకు నిరాకరించింది.

# ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు నామినేషన్

మొదటిపేజీ తరువాయి

నామినేషన్ దాఖలు కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, నాదెండ్ల మనోహర్, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, బీజేపీ నేత విష్ణుకుమార్ రాజు, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు, అలాగే నామినేషన్‌ను బలపరిచిన లోకేష్, మనోహర్‌కు నాగబాబు ధన్యవాదాలు తెలిపారు. కాగా.. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మొత్తం ఐదు స్థానాల్లో ఒక అభ్యర్థిగా నాగబాబు పేరు ఖరారైన విషయం తెలిసిందే. ఎమ్మెల్యేల కోటాలో నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికలకు కూటమిలో భాగంగా జనసేన అభ్యర్థిగా నాగబాబు పేరును పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ ఖరారు చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న నాగబాబును ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ వేయాలని సమాచారం అందించారు. ఇందులో భాగంగా నిన్న నాగబాబుతో నామినేషన్ పత్రాలపై సంతకాలు చేయించుకున్నారు.

అయితే ముందుగా నాగబాబును రాజ్యసభకు పంపిస్తారంటూ వార్తలు వచ్చాయి. విజయసాయి రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన స్థానంలో నాగబాబును పంపించాలని అనుకున్నప్పటికీ ఆ స్థానాన్ని ఖాళీ చేయించింది బీజేపీ కాబట్టి... ఆ స్థానాన్ని కమలం పార్టీకి వదలాలి అనే సూచనలు కూడా వచ్చాయి. అలాగే నాగబాబును కేబినెట్‌లో తీసుకోవాలని కూడా నిర్ణయించనప్పటికీ దీనిపై సోషల్ మీడియాలో నెగిటివ్ కామెంట్స్ రావడంతో ఆ నిర్ణయాన్ని విరమించుకున్నారు. చివరకు ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడిన అనంతరం ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నిల్లో జనసేన అభ్యర్థిగా నాగబాబు పేరును పవన్ కళ్యాణ్ ఖరారు చేశారు.

# ఏపీ ప్రభుత్వం కీలక ప్రకటన

మొదటిపేజీ తరువాయి

తీసుకువచ్చిందని గుర్తుచేశారు. ఏపీలో 10,032 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల నిర్మాణాన్ని చేపట్టారని అన్నారు. 3,015 కేంద్రాల నిర్మాణం పూర్తయ్యిందని.. కొన్ని పురోగతిలో ఉన్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు సక్రమంగా విధులు నిర్వహించేలా నిరంతరం సమీక్ష చేస్తున్నామని అన్నారు. బీఎస్సీ నర్సింగ్ చేసిన వారినే కమ్యునిటీ హెల్త్ ఆఫీసర్లుగా నియమించామని తెలిపారు. సీహెచ్‌ఓ ఉద్యోగాలు ప్రస్తుతం 234 ఖాళీలు ఉన్నాయన్నారు. సీహెచ్‌ఓలకు రూ. 25 వేలు వేతనంతో కాంట్రాక్టు విధానంలో తీసుకున్నామని చెప్పారు. గ్రామాల్లో ఉండే సీహెచ్‌ఓలకు రూ. 15 వేలు ప్రోత్సాహకం ఇచ్చే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

ఫ్రీహోల్డ్ భూముల అక్రమాలపై శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఏపీ రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ సమాధానం ఇచ్చారు. ఫ్రీ హోల్డ్ భూముల్లో జరిగిన అక్రమాలపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఫ్రీ హోల్డ్ చేసిన భూముల రీ వెరిఫికేషన్ కొనసాగుతోందని అన్నారు. మొత్తం 13 లక్షల 59 వేల ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేశామని గుర్తుచేశారు. 11 లక్షల 56 వేల ఎకరాల్లో రీ వెరిఫికేషన్ పూర్తయిందని తెలిపారు. రీ వెరిఫికేషన్ పూర్తయిన భూముల్లో ఐదు లక్షల 8 వేల ఎకరాలు నిబంధనలకు విరుద్ధంగా జరిగినట్లు తేలిందన్నారు. ఫ్రీ హోల్డ్ చేసిన భూముల్లో 25 వేల 214 ఎకరాలు రిజిస్ట్రర్ అవ్వగా...8,452 ఎకరాలు నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రర్ అయ్యాయని వివరించారు. ఫ్రీ హోల్డ్ భూములపై సమగ్ర విధానాన్ని ఆరుగురు మంత్రులతో వేసిన మంత్రివర్గ ఉపసంఘం రూపొందిస్తుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశానిర్దేశం

మొదటిపేజీ తరువాయి

అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలు, ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై చర్చించినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. ఏప్రిల్ 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారీ బహిరంగసభకు కేసీఆర్ ప్లాన్ చేశారు. ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో ప్రతినిధుల సమావేశం ఉంటుంది. సిల్వర్ జూబ్లీ పేరుతో హైదరాబాద్ లేదా వరంగల్‌లో బహిరంగ సభకు ప్రణాళికలు వేస్తున్నట్లు సమాచారం.

ఇక చాలా రోజుల తర్వాత గులాబీ బాస్ కేసీఆర్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరవుతున్నారు. గత బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజు మాత్రమే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. బడ్జెట్ తర్వాత మీడియా పాయింట్ వద్ద మాట్లాడి వెళ్లిపోయారు. ఒకరోజు అసెంబ్లీకి వచ్చి మొహం చాటేసారని అధికార పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఈనెల 9 నుంచి జరిగే తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో బీఆర్ఎస్ అధినేత పాల్గొంటారని గులాబీ వర్గాలంటున్నాయి., కాళేశ్వరం, అప్పుల విషయంలో ప్రభుత్వ తీరును సభ సాక్షిగా కేసీఆర్ ఎండగడతారంటున్నారు బీఆర్ఎస్ నేతలు. దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడండి కేసీఆర్ అంటూ కాంగ్రెస్ నేతలు సవాల్ చేయడం.. మరోవైపు బీఆర్ఎస్ అధినేత సభకు రావడం లేదని హైకోర్టులో పిటిషన్ దాఖలు కావడం.. అనర్హత హెచ్చరికలు కూడా కేసీఆర్ అసెంబ్లీకి వెళ్లేందుకు కారణాలుగా చెబుతున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం నుంచే పార్టీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.



ఏడాదిన్నర కాలంగా మూడుసార్లు మాత్రమే తెలంగాణ భవన్‌లో సమావేశాలు నిర్వహించారు. రెండు వారాల క్రితం జరిగిన సమావేశంలోప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రకటించారు కేసీఆర్. పార్టీ ఆవిర్భావించి 25ఏళ్లు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను జరిపేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# బీఎడ్ పరీక్ష పేపర్ లీక్

మొదటిపేజీ తరువాయి

యాజమాన్యమే ఈ ప్రశ్న పత్రం లీక్ చేసిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మధ్యాహ్నం 2.00 గంటలకు ప్రాస్పెక్టివ్స్ ఇన్ చైల్డ్ డెవలప్‌మెంట్ పరీక్షను నిర్వహించారు. అయితే అరగంట ముందే ఈ పరీక్ష పత్రం లీక్ అవడం గమనార్హం. మరోవైపు మార్చి 6వ తేదీ నుంచి బీఎడ్ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమైనాయి. తొలిరోజే.. ఈ ప్రశ్న పత్రం లీక్ అయిందని విమర్శలు వెల్లువెత్తాయి. ఇంకోవైపు ఈ పరీక్షల నిర్వహణపై ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఉన్నతాధికారులను వివరణ కోరగా.. ఈ అంశంపై తమకు ఫిర్యాదు అందలేదని స్పష్టం చేశారు. ఇక గతంలో యూనివర్శిటీ తరపున ప్రశ్నాపత్రాలను పోలీస్ స్టేషన్‌కు పంపించి అక్కడి నుంచి పరీక్షా కేంద్రాలకు తరలించేవారు. కానీ ఈ సారి మాత్రం ప్రశ్నాపత్రాలను కాలేజీలకు సీడీల్లో పంపించారు. అరగంట ముందు సీడీ పాస్ వార్డ్‌లు యాజమాన్యాలకు పంపిస్తున్నారు. దీంతో ప్రశ్నపత్రాల విషయంలో పోలీసుల పర్యవేక్షణ లేకుండా పోయిందనే విమర్శలు వెల్లువెత్తాయి. యాజమాన్యాలకు పాస్ వార్డ్ రాగానే ప్రశ్న పత్రాన్ని విద్యార్థులకు పంపిస్తున్నారు.

# విద్యార్థులకు గుడ్‌న్యూస్

పాఠశాలలు 45 రోజులకుపైగా మూసి ఉండనున్నాయి. అయితే ప్రభుత్వం అధికారికంగా ఇంకా వెల్లడించలేదు. ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతున్నందున విద్యార్థుల భద్రత కోసం అధికారులు ఈ షెడ్యూల్‌ను నిర్ణయిస్తారు. ఈ వేసవి చాలా తీవ్రంగా ఉంటుందని వాతావరణ నివేదికలు సూచిస్తున్నాయి. అనేక జిల్లాల్లో వేడి గాలులు వీచే అవకాశం ఉంది. తీవ్రమైన పరిస్థితులు కొనసాగితే ప్రభుత్వం సెలవులను పొడిగించే అవకాశం కూడా ఉందని తెలుస్తోంది. పునఃప్రారంభ తేదీలో ఏవైనా మార్పులకు సంబంధించి అధికారిక నోటిఫికేషన్‌లతో తల్లిదండ్రులు, పాఠశాల నిర్వాహకులు గమనించాల్సి ఉంటుందని సూచించారు. ఇంతలో విద్యాపరమైన అంతరాయాలను నివారించడానికి వేసవి సెలవులకు ముందే సిలబస్‌ను పూర్తి చేయాలని విద్యా అధికారులు పాఠశాలలను ఆదేశించినట్లు తెలుస్తోంది. విద్యార్థులు, తల్లిదండ్రులు షెడ్యూల్‌లో ఏవైనా తదుపరి సూచనలు లేదా మార్పుల కోసం వారి సంబంధిత పాఠశాలలను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# పోసానికి గుడ్ న్యూస్ కానీ..

మొదటిపేజీ తరువాయి

చేసింది. పోసానిని కస్టడీకి ఇవ్వాలంటూ దాఖలైన పిటిషన్‌ను మొబైల్ కోర్టు కొట్టి వేసింది. మరోవైపు పల్నాడు జిల్లాలోని నరసరావుపేటలో పోసానిపై నమోదైన కేసులో మాత్రం ఆయనకు బెయిల్ మంజూరు చేయలేదు. అయితే పోసానికి రెండు రోజుల పాటు పోలీసుల కస్టడీకి అనుమతి ఇస్తూ.. నరసరావుపేట కోర్టు శుక్రవారం అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో శని, ఆదివారాలు పోసానిని పోలీసులు విచారించనున్నారు. అయితే పోసాని కోరితే.. న్యాయవాది సమక్షంలో ఆయన్ని విచారించాలంటూ పోలీసుకు కోర్టు సూచించింది. ఇంకోవైపు.. పోసాని బెయిల్ పిటిషన్‌పై విచారణను సోమవారానికి కోర్టు వాయిదా వేసింది. జగన్ ప్రభుత్వ హయాంలో.. పోసాని కృష్ణమురళికి ఏపీ ఫిలిం టెలివిజన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎఫ్‌టీవీడీసీ) చైర్మన్‌గా పని చేశారు. ఆ సమయంలో టీడీపీ అధినేత, ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌తోపాటు అతడి కుటుంబ సభ్యులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో పోసాని కృష్ణమురళిపై పలువురు ఫిర్యాదు చేశారు. దీంతో పోసానిపై వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు.అలాగే సీఐడీ సైతం పోసాని కృష్ణమురళిపై కేసు నమోదు చేసింది. అయితే ఫిబ్రవరి ఆఖరి వారంలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో పోసాని కృష్ణమురళిని ఆయన నివాసంలో ఏపీలోని రాయచోటి పోలీసులు అరెస్ట్ చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ట్విస్ట్

మొదటిపేజీ తరువాయి

దేశానికి వెళ్లినట్టు అధికారులు గుర్తించారు. రెడ్ కార్నర్ నోటీస్ జారీ చేయడానికి కావల్సిన ప్రక్రియను సీఐడీ పూర్తి చేసి సీబీఐకి అందజేసింది. త్వరలోనే సీబీఐ రెడ్ కార్నర్ నోటీసులు ఇవ్వనుంది. రెడ్ కార్నర్ నోటీస్ సీబీఐ ఇవ్వగానే ఏ దేశంలో ఉన్న దొరికిపోతారని పోలీసులు చెబుతున్నారు. హైదరాబాద్ పోలీసులు పంపిన రెడ్ కార్నర్ నోటీస్ వినతిని సీబీఐకి సీఐడీ పంపించింది. కాగా.. ఈ కేసులో నిందితులుగా ఉన్న ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్ అమెరికాలో తలదాచుకున్న విషయం తెలిసిందే. వీరిని విచారణ జరిపితే ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలు వాస్తవాలు బయటపడతాయని హైదరాబాద్ పోలీసులు భావించారు. అయితే వారిని అమెరికా నుంచి హైదరాబాద్ రప్పించేందుకు.. అలాగే వీరిద్దరినీ తమకు అప్పగించాలని ఇప్పటికే సీబీఐకి సీఐడీ అధికారులు లేఖ రాశారు. సీబీఐకు కావాల్సిన సమాచారాన్ని అందజేశారు. సీబీఐ రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చిన తర్వాత అమెరికాలో ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకోవాలనే ప్రక్రియ కొనసాగుతోంది.

# బలవంతంగా రుద్దొద్దు

మొదటిపేజీ తరువాయి

ఆరోపించారు. అందరికీ మంచి జరగాలని ఉంటే అఖిలపక్ష సమావేశాన్ని ఎందుకు నిర్వహించడం లేదని నిలదీశారు. ప్రభుత్వపరమైన నిర్ణయాన్ని అధికారులపై ఎందుకు వదిలేస్తున్నారని ప్రశ్నించారు. పునర్విభజనపై అన్ని రాజకీయ పార్టీలను పిలిచి చర్చించాలని డిమాండ్ చేశారు. కుటుంబ నియంత్రణ విధానానికి ముందు 1971 జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని అన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఎక్కువ మంది పిల్లల్ని కనాలని చెబుతున్నారుగా అని ప్రశ్నించగా.. "30ఏళ్ల తర్వాత పునర్విభజన చేపట్టమనండి. అప్పుడు దక్షిణాది సత్తా ఆధారంగా సంఖ్య పెరుగుతుంది. అప్పుడు మా నియోజకవర్గాలూ పెరుగుతాయి" అంటూ నవ్వులు పూయించారు. హిందీ ఈ దేశంలో ఎక్కువ మంది మాట్లాడే భాష మాత్రమేనని, అది జాతీయ భాష కానేకాదని రేవంత్ చెప్పారు.

హైదరాబాద్
తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

## కుందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు ఎంపిక





తొలిఅడుగు, జనగామ, మార్చి 07: శాడ పాల్సన్ శాడ కన్నయ్య ఇన్స్పైర్ మనక్-2025 అవార్డులకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను గైడ్ టీచర్ శ్రీ బి శ్రీనివాస చారి ని ప్రధానోపాధ్యాయులు బిట్ల రవిశంకర్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,రజిత, కృష్ణవేణి, రమాదేవి, శ్రీనివాసచారి, రాములు, సుధారాణి, రజని మరియు పాఠశాల సిబ్బంది సిద్ధార్థ అభినందనలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

తొలిఅడుగు, జనగామ, మార్చి 07 : కుందారం గ్రామం ఎస్సీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో స్వ పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగిందిలి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా షాడ షారో విధులు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలనూ స్వీయ క్రమశిక్షణను పెంపొందిస్తుందని అన్నారు, విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి ఆసక్తితో సబ్జెక్టుల వారిగా బోధించడం జరిగింది , ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



## మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలి :

తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, మార్చి 07 : అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం వారోత్సవం సందర్భంగా జంగారెడ్డిగూడెం ధర్మన్న స్మారక భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కూరసం లత మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై హత్యలు అత్యాచారాలు లైంగిక వేధింపులు గృహహింసలు బాగా పెరిగాయని మహిళల పని ప్రదేశాలలో హింసించడం మరింత పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మనువాద పాసిస్ట్ విధానాలు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం మహిళలను రెండవ తరగతి పౌరురాలుగా వంట ఇంటి కుందేలుగా ఉండాలని ప్రయత్నాలు తీవ్రంగా జరుగుతున్నాయని అన్నారు. సమాజాభివృద్ధి దృష్టిలో పెట్టుకోకుండా మనువాద అనాగరిక సమాజంలో స్త్రీలు ఎంత హింసకు గురయ్యారు ఆ విధంగా చేయాలని ప్రోత్సహిస్తున్నారని నేడు సమాజం ఎంత అభివృద్ధి చెందిందని శాస్త్ర సాంకేతిక నైపుణ్యం పురుషులతో పాటు స్త్రీలు కూడా సమాన స్థాయిల అభివృద్ధి చెందుతున్నారని అంతరిక్షంలో కూడా మహిళలు వెళ్లి తన సత్తా చాటుతున్నారని కేంద్ర బిజెపి అనుసరించే మహిళ వ్యతిరేక విధానానికి వ్యతిరేకంగా స్త్రీ పురుషులు సమానమేనని భావన సమాజంలో పెంపొంది విధంగా ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇవే డబ్ల్యు అలివేలు సర్పంచ్ కారం లక్ష్మి కే రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## జంగారెడ్డిగూడెం మండలం గురవాయి గూడెం ఆర్ ఎల్ బి రోడ్ ఆక్రమణ



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం మార్చి 7 : జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం ఆర్ అండ్ బి రోడ్డు గురవుతున్న చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి అధికారులు, జంగారెడ్డిగూడెం టు ఏలూరు వేల సంఖ్యల వాహనాలు రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై, కొంతమంది బడాబాబులు అండదండలతో ఆర్ అండ్ బి రోడ్డు సైతం ఆక్రమించి తాత్కాలిక నిర్మాణాలు నిర్మిస్తూ లక్షల గడుస్తున్న వ్యాపారస్తులు అని వాహనదారులు వాపోతున్నారు, కార్యదర్శి అక్రమ కట్టడాలు ప్రోత్సహిస్తున్నాడని ఆరోపణ చేస్తున్న స్థానికులు ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు అక్రమ కట్టడాలపై ఉక్కు పాదం మోపి స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## దర్భ గూడెంలో భారీ అన్న సమారాధన,

తొలి అడుగు, జీలుగుమిల్లి, మార్చి 07: మండలంలోని దర్భగూడెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ భూలక్ష్మి అమ్మవారి 50వ వార్షికోత్సవ ఉత్సవాలు ఎంతో ఘనంగా ముగిసాయి. చివరి రోజు అయిన శు క్రవారం అమ్మవారి ఆలయం వద్ద ఘనంగా అన్న సమారాధన జరిగింది. అంతకు ముందు అమ్మవారికి అర్చకులు జటావల్లబుల త్రినాథ్ మూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక కుంకుమ పూజలు, లక్ష్మీ హెూమం జరిగింది. అనంతరం ఆలయం వద్ద బొల్లారెడ్డి సత్తిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు సునీల్ రెడ్డి ద్రవ్య సహాయంతో భారీ అన్న సమాధానం కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న సమారాధనకు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి రాఘవరెడ్డి, సురేష్ రెడ్డి, పర్రెడ్డి రామకృష్ణారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## జంగారెడ్డిగూడెం ఆర్టీవో కార్యాలయం లో మహిళా దినోత్సవం కార్యక్రమం



తొలిఅడుగు, జంగారెడ్డిగూడెం మార్చి 7 : జంగారెడ్డిగూడెం ఆర్టీవో కార్యాలయంలో ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ఆదేశాలతో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో ఎంవి రమణ తాసిల్దార్ స్లీవ జోజి పాల్గొని అంగన్వాడి టీచర్లకు బహుమతులు అందజేశారు.

# పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం

తొలి అడుగు, టీ నర్సాపురం, తూర్పుగోదావరి జిల్లా, మార్చి 07 : దేవరపల్లిలో %దీఖా=ఖావీ% అండ్ ఆనంద్ ఇన్స్టిట్యూషన్ నందు గోపాలపురం ముఖ్య నేతలతో పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే సిరి బాలరాజు మార్చి 14వ తేదీ జరిగేటటువంటి జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం గురించి పాల్గొన్నారు. గోపాలపురం నియోజకవర్గం ప్రయాణ ఏర్పాట్లు లోటుపాటు గురించి ముఖ్య నేతలతో  చర్చించి ఆవిర్భావ సభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టమనుకు రవికుమార్ గోపాలపురం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ దొడ్డి గర్ల సువర్ణ రాజు రాజమండ్రి పార్లమెంట్




సమన్వయ కమిటీ నెంబర్ ఎర్ర నాగుల శ్రీనివాసరావు, అన్ని మండలాల అధ్యక్షులు వీర మహిళలు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# జియోస్టార్‌లో 1100 మంది ఉద్యోగులకు ఎసరు




తొలిఅడుగు ,న్యూఢిల్లీ : రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు చెందిన వయాకామ్ 18, వాల్ట్ డిస్నీ ఇండియా యూనిట్ల మధ్య కొత్తగా ఏర్పడిన సంయుక్త భాగస్వామ్య సంస్థ జియోస్టార్‌లో 1100 మంది ఉద్యోగులు రోడ్డున పడనున్నారని తెలుస్తోంది. నెల రోజుల కిందటే తొలగింపుల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ ఉద్వాసనలు ఇప్పట్లో ముగియవని.. జూన్ వరకు కొనసాగుతాయని సంబంధిత అధికారి ఒక్కరు పేర్కొన్నట్లు జాతీయ మీడియాల్లో రిపోర్టులు వస్తోన్నాయి. ప్రధానంగా డిస్ట్రిబ్యూషన్, ఫైనాన్స్, కమర్షియల్, లీగల్ విభాగాల్లో తొలగింపులు ఉంటున్నాయి. వేటు పడిన వారిలో ఎంట్రీ లెవల్ ఉద్యోగులు, సీనియర్ మేనేజర్లు, సీనియర్ డైరెక్టర్లు, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ స్థాయి ఉద్యోగులు కూడా ఉన్నారు. వయాకామ్ 18, డిస్నీ స్టార్ ఇండియా విలీనాన్ని దేశంలోనే అతిపెద్ద మీడియా సంస్థ సృష్టిగా ఆ పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. రెండు పెద్ద కంపెనీలు ఏకమైనప్పుడు సిబ్బందిపై వేటు ఉంటుందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. కాగా.. ఛాంపియన్స్ ట్రోఫీ, ఉమెన్స్ ప్రీమియర్ లీగ్, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) వంటి వాటిల్లో పని చేస్తోన్న ఉద్యోగులపై ప్రభావం ఉండదని సమాచారం. 2025లో భారీ లాభాలను ఆర్జించాలని జియోస్టార్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలోనే సిబ్బందికి ఎసరు పెడుతోంది. ఉద్యోగం కోల్పోయిన వారికి వారి పదవీకాలాన్ని బట్టి 6 నుంచి 12 నెలల జీతంతో సహా ఇతర ప్యాకేజీలను అందించనున్నట్లు తెలుస్తోంది. బాధిత ఉద్యోగులకు ఒకటి నుంచి మూడు నెలల వరకు నోటీస్ పీరియడ్‌తో పాటు కంపెనీలో పూర్తయిన ప్రతి ఏడాదికి ఒక నెల పూర్తి వేతనం లభిస్తుంది. 2024 నవంబర్‌లో రిలయన్స్‌కు చెందిన వయాకామ్18, స్టార్ ఇండియా మధ్య జాయింట్ వెంచర్‌గా జియో స్టార్ ఏర్పడింది. ఐపిఎల్ 2025 కోసం జియోస్టార్ రికార్డు స్థాయిలో రూ.5,000 కోట్ల ప్రకటనల రెవెన్యూ సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది


# 74,000 పైకి సెన్సెక్స్ రూ.4.54 లక్షల కోట్ల సంపద వృద్ధి

తొలిఅడుగు ,వార్త: ముంబై: భారత స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు వరుసగా రెండో రోజూ లాభపడ్డాయి. గురువారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 609.86 పాయింట్లు బలపడి 74,340.09 వద్దకు చేరుకుంది. నిఫ్టీ 207.40 పాయింట్ల వృద్ధితో 22,544.70 వద్ద స్థిరపడింది. అంతర్జాతీయ మార్కె ట్లో ముడి చమురు ధరలు గణనీయంగా తగ్గిన నేపథ్యంలో మార్కెట్ దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లలో జోరుగా కొనుగోళ్లు జరగడంతోపాటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫల విషయంలో కాస్త మెత్తబడటం మార్కెట్ ర్యాలీకి దోహదపడ్డాయి. ఈక్విటీ మదుపరుల సంపదగా పరిగణించే బీఎసఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4.54 లక్షల కోట్ల మేర పెరిగి రూ.397.58 లక్షల కోట్లకు చేరుకుంది. నయారా ఎనర్జీ (గతంలో ఎస్సార్ ఆయిల్) తన మైనారిటీ షేర్‌హోల్డర్ల నుంచి 2.59 కోట్ల షేర్లను ఒక్కొక్కటీ రూ.731 చొప్పున తిరిగి కొనుగోలు (బైబ్యాక్) చేయనున్నట్లు తెలిపింది. ఐఐఎఫఎల్ క్యాపిటల్ సర్వీసెస్ అనుబంధ విభాగమైన ఐఐఎఫఎల్ ఫెసిలిటీస్ సర్వీసెస..ఓపెన్ మార్కెట్లో బ్లాక్ డీల్




ద్వారా హైదరాబాద్‌కు చెందిన అవంతి ఫీడ్స్‌లో మరో 4.4 శాతం వాటాను రూ.470 కోట్లకు దక్కించుకుంది. ఈ మంగళవారం కూడా ఐఐఎఫఎల్ సర్వీసెస్ అవంతీ ఫీడ్స్‌లో 4.4 శాతం వాటాను రూ.435 కోట్లకు కొనుగోలు చేసింది. ప్రముఖ రియల్టీ కంపెనీ సత్వ గ్రూప్, అంతర్జాతీయ ప్రైవేట్ ఈక్విటీ దిగ్గజం బ్లాక్‌స్టోన్ స్పాన్సర్లుగా ఉన్న నాలెడ్జ్ రియల్టీ ట్రస్ట్.. రీట్స్ (రియల్ ఎస్టేట్ ఇన్వెస్టమెంట్ ట్రస్ట్) పబ్లిక్ ఇష్యూకు అనుమతి కోరుతూ సెబీకి ప్రాథమిక ముసాయిదా పత్రాలు సమర్పించింది. ఈ ఇష్యూ ద్వారా రూ.6,200 కోట్లకు పైగా సమీకరించాలను కుంటోంది.

# గోల్డ్ లోన్ అంత ఈజీ కాదు బాసూ.. ఇకపై ఆర్బీఐ కఠిన నిబంధనలు.!




తొలిఅడుగు , బంగారం అంటే  కేవలం అలంకార ప్రియం మాత్రమే కాదు, ఆర్థికంగా ఆదుకునే  భరోసా కూడా. సామాన్యుల నమ్మకం ఇదే. కష్టం వస్తే  గోల్డ్ లోన్‌తో గట్టెక్క వచ్చు అనుకునే వాళ్లకు గడ్డు కాలం రాబోతుంది.  భద్రం అని బ్యాంకుల్లో బంగారం తాకట్టు పెడితే..బ్యాంకు సిబ్బంది చేతివాటంతో అసలుకే ఎసరు వస్తోంది. బంగారం అంటే  కేవలం అలంకార ప్రియం మాత్రమే కాదు, ఆర్థికంగా ఆదుకునే  భరోసా కూడా. సామాన్యుల నమ్మకం ఇదే. కష్టం వస్తే  గోల్డ్ లోన్‌తో గట్టెక్క వచ్చు అనుకునే వాళ్లకు గడ్డు కాలం రాబోతుంది.  భద్రం అని బ్యాంకుల్లో బంగారం తాకట్టు పెడితే..బ్యాంకు సిబ్బంది చేతివాటంతో అసలుకే ఎసరు వస్తోంది. కస్టమర్లు తాకట్టు పెట్టిన బంగారాన్ని దారి మళ్లిస్తూ మోసాలకు పాల్పడిన బ్యాంకు సిబ్బంది వైనాలు ఇటీవల  సంచలనం రేపాయి.మరోవైపు దేశవ్యాప్తంగా  గోల్డ్ లోన్స్  అడ్డగోలుగా పెరుగుతోన్న క్రమంలో వీటన్నింటికీ కళ్లెం వేసేందుకు నిబంధనలను మరింత కఠినతరం చేసే దిశగా  ఆర్‌బిఐ చర్యలు చేపట్టబోతుంది. ఏ బ్యాంక్‌కు వెళ్లినా..ఏ ఫైనాన్షియల్ ఆఫీస్‌కు వెళ్లినా  గంటలో అరగంటలో గోల్డ్‌లోన్ ఇవ్వబడును  అని తాటికాయంత అక్షరాలతో ఆకర్షణీయపై ప్రకటనలు కన్పిస్తాయి. లోన్ మంజూరు కావాలంటే అప్రయిజర్లే  కింగ్ మేకర్లు.  బంగారాన్ని పరీక్షించి.. తూకం వేసి ఎంత రుణం ఇవ్వాలో నిర్ణయిస్తారు. అక్కడే  మోసాలకు తెరలేస్తోంది. పైకం కొద్దీ లోన్ మంజరు చేయడం..కొన్ని సార్లు గిల్టు నగలను తాకట్టు పెట్టి బ్యాంక్‌లను బురిడీ కొట్టించడం వంటి మోసాలు కొకొల్లుగా జరిగాయి. జరుగుతున్నాయి. ఇట్టాంటి వాటిని కట్టడి చేసేందుకు ఆర్‌బీఐ కొరడా ఝులిపించబోతుంది. లోన్ తీసుకునేది ఎవరు? తాకట్టు పెట్టే బంగారం వారిదేనా? అని  ఆరా తీయడం సహా  అందుకు సంబంధించిన  ఆధారాలను విధిగా సమర్పించాలనే నిబంధన తీసుకురాబోతుంది ఆర్‌బీఐ. గోల్డ్ లోన్ జారీ చేయాలంటే  తాకట్టు బంగారం తమదేనని వినియోగదారులు  కంపల్సరీగా ఆధారాలు ఇవ్వాలి. ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ సహా కస్టమర్ల బ్యాంక్ గ్రౌండ్‌ను వెరీఫై చేసుకున్నాకే  రుణాలు ఇవ్వాలని బ్యాంక్‌లకు ఆర్‌బీఐ ఆదేశాలు జారీ చేయబోతుందని తెలుస్తోంది. ఇక నుంచి  ఇలా  బంగారం తాకట్టు పెట్టగానే అలా రుణం జారీ చేయడం  ఉండదు. ఎవరు?  ఏ అవసరం కోసం లోన్ తీసుకుంటున్నారు? తాకట్టు పెట్టే బంగారం వారిదేనా?  ఇలాంటి వివరాలన్నింటిని విధిగా తీసుకోవడం సహా ఏ పర్సస్ కోసం లోన్ తీసుకుంటున్నారో..అందుకోసమే  నగదు వాడుతున్నారా?లేదా ?అని చెక్ చేసేలా విధివిధానాలు రాబోతున్నాయి. గోల్డ్ లోన్ తీసుకునే వారికి   20వేలకు మించి నగదు చేతికి ఇవ్వవద్దని , 20వేలకు మించి బ్యాంక్ అకౌంట్ ద్వారా ట్రాన్సాక్షన్ జరగాలని ఇప్పటికే నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ ..%చీదీఖీజ%లను ఆదేశించింది ఆర్‌బీఐ. గోల్డ్ లోన్  మంజూరు చేసే క్రమంలో  బంగారం విలువ నిర్ధరణతో పాటు ప్రాసెసింగ్ రుసుములు, వడ్డీ విషయంలో వేర్వేరు పద్ధతులను ఆర్థిక సంస్థలు అనుసరిస్తున్నట్లు ఆర్‌బీఐ దృష్టికొచ్చింది. ఒకే పాన్‌కార్డుపై ఒకే ఏడాది అనేకమార్లు  గోల్డ్ లోన్ చేయడం, డిఫాల్టర్లకు సమాచారం ఇవ్వకుండానే వారు తాకట్టు పెట్టిన బంగారాన్ని వేలం వేయడం వంటి అంశాలను ఆర్‌బీఐ తీవ్రంగా పరిగణించింది. వీటన్నింటిపై సెవన్‌మెన్ కమిటీని ఏర్పాటు చేసింది. 16 నెలల పాటు సదరు కమిటీ  గోల్డ్ రుణాల్లో జరుగుతున్న అవకతవకలను క్షుణ్ణంగా పరిశీలించింది. కమిటీ నివేదిక  ఆధారంగా గోల్డ్ లోన్స్‌పై స్పష్టమైన గైడ్‌లైన్స్ ఇవ్వాలని నిర్ణయించింది ఆర్‌బీఐ.

# సంపాదకీయం

బహుజనుల ఆత్మగౌరవ పతాక

దేశ స్వాతంత్ర్య పోరాటంలో మహిళల త్యాగాలు, భాగస్వామ్యాలు కూడా మరువ లేనివి. అలాగే ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలోనూ ఒక త్యాగశీలి భాగస్వామ్యం చాలా మందికి తెలియనిది. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం అంటే వెంటనే గుర్తుకు వచ్చేది ఝాన్సీ రాణి. 1857వ సంవత్సరం సిపాయిల తిరుగుబాటు ఒక చరిత్ర. 1857లో ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించింది ఝాన్సీ లక్ష్మీబాయి. బ్రిటిష్ పాలనకు లొంగక, వారికి తన రాజ్యం స్వాధీన పరచడానికి ససేమిరా ఇష్ట పడక, రాజ్య రక్షణ కోసం జరిగిన యుద్ధంలో ఝాన్సీ వీరోచిత పోరాటం, వీర మరణం గురించి అందరికీ తెలిసిందే. ఈ పోరాటంలో ఝాన్సీ లక్ష్మీబాయికి నమ్మిన బంటుగా, విశ్వాస పాత్రురాలిగా, ఆత్మార్పణం గావించిన ఒక వీరదళిత నారి గురించి చాలా మందికి తెలియదు. ఆమె ఝల్కారీబాయి... ఝల్కారీబాయి గురించి తెలుసుకోక పోవడం చరిత్రకు అన్యాయం జరిగినట్లే భావించాలి. ఉత్తర భారతదేశ రాజ్యమైన ఝాన్సీ అనే రాజ్యానికి రాణి లక్ష్మీ బాయి. 1857లో అలజడి రేగడంతో ఝాన్సీ పట్టణం విప్లవ కారులకు నిలయంగా మారింది. లక్ష్మీబాయి స్వచ్ఛంద సైన్యాన్ని సమీకరించడం ద్వారా ఆత్మరక్షణ బలోపేతం చేసింది. మహిళలను కూడా సైన్యంలో చేర్చుకుని వారికి ఆయుధ శిక్షణను ఇవ్వనారంభించింది. ఆమె దగ్గర సైన్యాధ్యక్షులుగా ఉన్న వారంతా ఆమె యుద్ధం చేస్తున్న కారణానికి మద్దతుగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వారే. సెప్టెంబరు, అక్టోబరు 1857 లో ఆమె ప్రక్క రాజ్యాలైన దతియా, ఓర్చా రాజ్యాల నుంచి దాడిని విజయవంతంగా ఎదుర్కొన గలిగింది. హిందువులకు ఆవు పవిత్రం, ముస్లింలకు, పంది అసహ్యం. కానీ ఆంగ్లేయులు వాడే తూటాలకు ఆవుకొవ్వును, పందికొవ్వును వాడేవారు. అది సహించలేని సిపాయిలలో తిరుగుబాటు మొదలయ్యింది. ఇది గ్రహించిన ఆంగ్లేయులు హిందువులను, ముస్లింలను అనేక ఇబ్బందులకు గురిచేసారు. అది సహించలేని సిపాయిలు ఆంగ్లేయులపై తిరుగుబాటు చేయాలని సంకల్పించు కున్నారు. రాజ్యాన్ని ఆంగ్లేయులు ఆక్రమించుకోగా పారిపోయిన ఝాన్సీలక్ష్మీబాయి తాంత్యాతోపే మొదలైన తిరుగుబాటు దార్లతో చేయి కలిపి ఢిల్లీ, కాన్పూరు, ఔధ్ , ఝాన్సీతో పాటు అన్నీ ప్రాంతాలలో ఒకేసారి తిరుగుబాటు చేయాలని నిర్ణయించు కున్నారు. కానీ బ్రిటీష్ వారు పెట్టిన బాధలకు ఓర్వలేని మంగల్ పాండే అనే భారత సిపాయి తిరుగుబాటు చేయడంపై ఆంగ్లేయులు అప్రమత్తమై ఝాన్సీరాణిని నిర్బంధించి ఝాన్సి రాజ్యాన్ని కైవసం చేసుకున్నారు. ఇది భారత చరిత్రలో మొదటి స్వాతంత్ర్య సంగ్రామం. భారతనారీ క్షేత్రంలో మచ్చుతునక ఝాన్సీ లక్ష్మీబాయి. అయితే ఈ సమరంలో ఝల్కారీబాయి అనే వీరనారి పాత్ర మరువ లేనిది. ఝల్కారీబాయి (నవంబరు 22, 1830 %–% 1858) భారతీయ మహిళా సైనికురాలు. 1857 సిపాయి తిరుగుబాటు సందర్భంగా జరిగిన ఝాన్సీ యుద్ధంలో ప్రముఖపాత్ర పోషించింది. ఆమె ఝాన్సీ లక్ష్మీబాయి సైన్యంలోని మహిళా విభాగంలో సైనికురాలు. భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో సిపాయి తిరుగుబాటుగా, 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం'గా ప్రసిద్ధిగాంచిన 1857–58 నాటి వీరోచిత పోరాట ఘట్టంలో ఝాన్సీరాణి లక్ష్మీబాయికి ప్రతిరూపంగా కీలక భూమికను పోషించిన ఘనత దళిత బహుజన భూమి పుత్రిక ఝల్కారిబాయికే దక్కుతుంది. బుందేల్‌ఖండ్ ప్రాం తంలో ప్రజలు పాడుకునే జానపద బాణీల్లో ఝాన్సీలక్ష్మీబాయి సరసన ఝల్కారిబాయి సాహసాలను పాటల రూపంలో నేటికీ గుర్తు చేసుకోవడం విశేషం. ఝాన్సీ సమీపంలోని భోజ్‌లా గ్రామంలో కోరీ కులానికి చెందిన సదోవర్ సింగ్, జమునాదేవి దంపతులకు నిరుపేద వ్యవసాయకూలీ కుటుంబంలో 1830 నవంబర్ 22న జన్మించిన ఝల్కారిబాయి వీరనారిగా ఎదిగి, నేడు దళిత బహుజనుల ఆత్మగౌరవ పతాకగా మారింది. చిన్న వయసులోనే తల్లి మరణించడంతో తండ్రి పెంపకంలో గుర్రపుస్వారీ, కత్తిసాము వంటి యుద్ధ విద్యలు నేర్చుకుంది. అడవిలో పశువులను మేపుతున్న ఝల్కారిపై దాడి చేసిన చిరుత పులిని కేవలం చేతికర్రతో చాకచక్యంగా హతమార్చిన ఘటన సంచలనం రేపింది. ఝాన్సీ లక్ష్మీబాయి సైన్యంలో ఆయుధ విభాగంలో పనిచేస్తున్న పూరణ్ సింగ్‌ను వివాహం చేసుకున్న ఝల్కారిబాయి, తదనంతర కాలంలో లక్ష్మీబాయికి సన్నిహితమై సైన్యంలో చేరి 'దుర్గావాహిని' మహిళా సాయుధ దళానికి నాయకత్వం వహించింది. సిపాయి తిరుగుబాటు సందర్భంగా శత్రు సేనలతో జరిగిన యుద్ధంలో ప్రముఖ పాత్రను పోషించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయింది. 1858 ఏప్రిల్ 3న బ్రిటిష్ జనరల్ హగ్ రోజ్ నాయకత్వంలో బ్రిటిష్ సేనలు ఝాన్నీ రాజ్యాన్ని చుట్టుముట్టాయి. ఆ దాడి నుంచి లక్ష్మీబాయి సురక్షితంగా తప్పించుకుని కల్పి ప్రాంతంలో పోరాడుతున్న తిరుగుబాటు నాయకులను కలుసు కోవడానికి అనువుగా, ఝల్కారీబాయి తానే ఝాన్సీ లక్ష్మీబాయి నంటూ కోట ముందు ప్రత్యక్షమై బ్రిటిష్ సేనలను ముప్పుతిప్పలు పెట్టింది. ఆ దాడిలో ఝాన్సీలక్ష్మీబాయి రూపంలో బందీగా పట్టుబడ్డ ఝల్కారిబాయిని గుర్తుపట్టిన బ్రిటిష్ సేనలు, తదనంతర కాలంలో ఆమెను విడిచిపెట్టారా లేదా చంపేశారా అన్నది చెప్పడానికి స్పష్టమైన ఆధారాలు లేవు. 1858 జూన్ 17,లో రెండో రోజు యుద్ధములో రాణి మరణించింది. ఈ ఝల్కారిబాయి సాహసంతో స్ఫూర్తి పొందిన దళిత బహుజన రాజకీయ పార్టీల కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ఝల్కారిబాయి జీవితాన్ని, పోరాట ఘట్టాలను నాటకాలు, కథలుగా మలచి ఊరూరా ప్రచారం చేయడం జరిగింది. భారత ప్రభుత్వం, ఆమె జ్ఞాపకార్థం పోస్టల్ స్టాంపును విడుదల చేయడం గమనార్హం.

## తల్లిదండ్రులకు బహుమతి ఇస్తే పన్ను చెల్లించాలా?





తొలిఅడుగు: ఆదాయపు పన్నులో రకరకాల నియమాలు ఉంటాయి. ఒక వ్యక్తి తన సంపాదనపై ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. అయితే కొన్నింటిపై ట్యాక్స్ మినహాయింపు ఉంటుంది. మరి తల్లిదండ్రులకు ఏదైనా గిఫ్ట్ రూపంలో ఇస్తే ట్యాక్స్ చెల్లించాలా? భారతీయ సంస్కృతిలో బంధువులకు, స్నేహితులకు బహుమతులు ఇచ్చే సంప్రదాయం ఉంది. మీరు ఎవరి ఇంటికి వెళ్ళినా, ఖచ్చితంగా మీతో ఒక బహుమతి తీసుకెళ్తారు. పెళ్లిళ్లు, పుట్టినరోజులు కాకుండా ఇతర సందర్భాలలో బహుమతులు ఇస్తారు. కానీ ఆదాయపు పన్ను చట్టంలో కొన్ని షరతులు ఉన్నాయని మీకు తెలుసా? దీని కారణంగా పన్ను చెల్లింపుదారుడు అందుకున్న బహుమతులపై పన్ను మినహాయింపు పొందుతారు. బహుమతులపై ఆదాయపు పన్ను ఏ ఒక్క బహుమతిపైనా విధించదని, కానీ ఒక ఆర్థిక సంవత్సరంలో అందుకున్న మొత్తం బహుమతులపై విధిస్తారు. దీనికి సంబంధించి చాలా మంది మనసుల్లో అనేక రకాల ప్రశ్నలు తలెత్తుతాయి. ఉదాహరణకు.. నేను నా తల్లిదండ్రులకు బహుమతి ఇస్తే, నేను పన్ను చెల్లించాలా? భారతీయ ఆదాయపు పన్ను చట్టాల ప్రకారం.. ఒక వ్యక్తి తన తల్లిదండ్రులకు బహుమతి ఇస్తే సాధారణంగా ఎటువంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే, బహుమతిపై పన్ను విధించబడాలా వద్దా అని నిర్ణయించడానికి కొన్ని షరతులు, నియమాలు ఉన్నాయి. మీరు మీ తల్లిదండ్రులకు నగదు బహుమతిగా ఇస్తే, గరిష్ట పరిమితి లేదు. అది పూర్తిగా పన్ను రహితమైనది. మీరు మీ తల్లిదండ్రులకు ఏదైనా ఆస్తిని బహుమతిగా ఇస్తే అది కూడా పన్ను రహితంగా ఉంటుంది. కానీ గిఫ్ట్ డీడ్ చేయడం తప్పనిసరి. బంగారం, షేర్లు, ఆభరణాలు మొదలైన వాటికి పన్ను ఉచితం కాబట్టి మీరు వాటిని బహుమతిగా ఇవ్వవచ్చు.

## కృత్రిమ మేధ ఆవిష్కరణలకు మరింత ప్రోత్సాహం



తొలిఅడుగు: న్యూఢిల్లీ: ఇండియాఏఐ మిషన్ తొలి వార్షికోత్సవం సందర్భంగా కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గురువారం ఇండియాఏఐ కంప్యూట్ పోర్టల్, డేటా సెట్ ప్లాట్‌ఫామ్ 'ఏఐకోష'తో పాటు దేశంలో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు పలు కార్యక్రమాలను ప్రారంభించారు. ఇండియాఏఐ కంప్యూట్ పోర్టల్: ఈ వేదిక ద్వారా 18,000కు పైగా జీపీయూ (గ్రాఫిక్ ప్రాసెసింగ్ యూనిట్)లతోపాటు క్లౌడ్ స్టోరేజ్, ఇతర ఏఐ సేవలను వినియోగించుకోవచ్చు. విద్యార్థులు, స్టార్టప్‌లు, పరిశోధకులు, ప్రభుత్వ శాఖలు అందుబాటు ధరలో కంప్యూటింగ్ వనరులను ఉపయోగించుకోవడంతోపాటు దేశంలో ఏఐ మోడల్ ట్రైనింగ్, డెవలప్‌మెంట్‌ను వేగవంతం చేసేందుకు కేంద్రం ఈ మౌలిక వసతిని ప్రారంభించింది. ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత్‌లోనే అత్యంత చౌకగా గంటకు రూ.67కే జీపీయూల వినియోగ సేవలను ఈ పోర్టల్ ద్వారా అందుబాటులోకి తెచ్చామన్నారు. భారత చంద్రయాన్ మిషన్ తరహాలో చాలా తక్కువ ఖర్చుతో భారత్ సొంత ఏఐ మోడళ్లను అభివృద్ధి చేసుకోనుందని మంత్రి ఈ సందర్భంగా అన్నారు. అంతేకాదు, 3–4 ఏళ్లలో మేడ్ ఇన్ ఇండియా జీపీయూలు అందుబాటులోకి రానున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది సమగ్ర డేటాసెట్ ప్లాట్‌ఫామ్. అత్యంత నాణ్యమైన వ్యక్తిగతేతర డేటా సెట్ల వినియోగాన్ని క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం దీన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ వేదిక దేశీయ అవసరాలకు అనుగుణమైన ఏఐ మోడళ్ల అభివృద్ధిని ప్రోత్సహించేందుకు డెవలపర్లకు వనరులు, టూల్స్, నిపుణుల మార్గదర్శకత్వ సేవలను అందించనుంది. పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్యాల ద్వారా దేశంలో ఏఐ ఆవిష్కరణలకు ఊతమివ్వడంతో పాటు సొంత ఏఐ ఆవరణ వ్యవస్థను అభివృద్ధి చేసే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రూ.10,371 కోట్ల బడ్జెట్‌తో ఇండియాఏఐ మిషన్‌ను ప్రారంభించింది. గత ఏడాది మార్చిలో కేంద్ర కేబినెట్ దీని ఆమోదం తెలిపింది.

# పుచ్చకాయలు అతిగా తింటున్నారా..!



తొలిఅడుగు, ఆరోగ్యం : వేసవి కాలంలో పుచ్చకాయలకు ఫుల్లు డిమాండ్ ఉంటుంది. ఈ సీజన్‌లో ఈ పండును ఎక్కువగా తింటారు. దీని వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో 92శాతం నీరు, 6శాతం చక్కెర ఉంటాయి. వేసవిలో పుచ్చకాయ తినటం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. పుచ్చకాయ శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచడంలో సహాయపడుతుంది. శరీరంలో నీటి కొరతను తీరుస్తుంది. అందుకే అందరూ పుచ్చకాయను ఎక్కువగా తింటూ ఉంటారు. పుచ్చకాయను అధికంగా తీసుకోవడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. పుచ్చకాయలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది కడుపు ఉబ్బరం, గ్యాస్, డయేరియా వంటి అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. సమాచారం ప్రకారం, పుచ్చకాయలో మంచి మొత్తంలో పొటాషియం ఉంటుంది. ఇది కిడ్నీ సమస్యలను మరింతగా పెంచే అవకాశం ఉంది. పుచ్చకాయను అధికంగా తీసుకోవడం వల్ల కాలేయంలో వాపు వస్తుంది. దీనివల్ల కాలేయం క్రమంగా బలహీనపడుతుంది. మద్యం సేవించే వ్యక్తులు దీని కారణంగా మరిన్ని సమస్యలను ఎదుర్కొంటారు. ఇది మాత్రమే కాదు డయాబెటిస్ సమస్య ఉన్నవారు పుచ్చకాయను పరిమిత పరిమాణంలో తినాలి. ఎందుకంటే ఇందులోని సహజ చక్కెర మీ బ్లడ్‌షుగర్‌ని పెంచుతుంది. పుచ్చకాయను ఎక్కువగా తీసుకుంటే గుండె సంబంధిత సమస్యలు కూడా వస్తాయని నిపుణులు సూచిస్తున్నారు.. వేసవి కాలంలో ప్రతిరోజూ పుచ్చకాయ తినడం వల్ల ఎలక్ట్రోలైట్ సమతుల్యత దెబ్బతింటుంది. ఇది తలనొప్పి, కండరాల బలహీనతకు దారితీస్తుంది. కొంతమందికి పుచ్చకాయ తినడం వల్ల అలెర్జీలు వచ్చే అవకాశం ఉంటుంది. పుచ్చకాయను ఎక్కువగా తినడం వల్ల దద్దుర్లు, చర్మం వాపు, మొటిమలు, దురద వంటి సమస్యలు వస్తాయి. పుచ్చకాయను ఎక్కువగా తినడం వల్ల శరీరం నీటితో నిండిపోతుంది. అధిక హైడ్రేషన్‌తో బాధపడాల్సి వస్తుంది. పుచ్చకాయలో మంచి మొత్తంలో పొటాషియం ఉంటుంది. ఇది అధిక రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అందువల్ల, పుచ్చకాయను ఎక్కువ మొత్తంలో తినడం వల్ల గుండె సంబంధిత సమస్యలు తలెత్తుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రాకుండా ఉండాలంటే పుచ్చకాయని తక్కువ మోతాదులో తినడం మంచిది.

# మెరిసే చర్మానికి బెస్ట్ ఫేస్ ప్యాక్..!



తొలిఅడుగు, ఆరోగ్యం : చింతపండు వంటల్లో పుల్లని రుచిని అందించడమే కాదు, చర్మ సంరక్షణలోనూ గొప్పగా ఉపయోగపడుతుంది. ఇది తెలియని చాలా మంది మహిళలు దీని ప్రయోజనాలను పూర్తిగా ఆస్వాదించలేకపోతున్నారు. మొటిమలు, చర్మం మసకబారడం, మచ్చలు వంటి సమస్యలను తగ్గించడంలో చింతపండు అద్భుతమైన సహాయాన్ని అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇంట్లోనే ఈ చింతపండుతో తేలికగా ఫేస్ ప్యాక్స్ తయారు చేసుకోవచ్చు. చింతపండును చిన్న ముక్క తీసుకొని పావుకప్పు గోరువెచ్చని నీటిలో 10 నిమిషాలు నాననివ్వాలి. తర్వాత గుజ్జును వేరుచేసుకొని, అందులో ఒక చెంచా ముల్తానీ మట్టి, కొద్దిగా రోజా వాటర్ కలిపి మిశ్రమం తయారు చేయాలి. ఈ పేస్టును ముఖానికి, మెడకు అప్లై చేసి 15 నిమిషాల పాటు విడిచిపెట్టాలి. ఆపై చల్లటి నీటితో శుభ్రంగా కడిగేయాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే మొటిమలు తగ్గి చర్మం కాంతివంతంగా మారుతుంది. ఒక టేబుల్ స్పూన్ చింతపండు గుజ్జులో అరచెంచా పసుపు కలిపి పేస్టును తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. పసుపులోని యాంటీ సెప్టిక్ లక్షణాలు చర్మాన్ని రక్షిస్తాయి. చింతపండు సహాయంతో చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. చింతపండు గుజ్జును తీసుకొని అందులో అరటిపండు గుజ్జు, శెనగపిండిని కలిపి మృదువైన పేస్టును తయారు చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి పూర్తిగా ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఇది సహజమైన బ్లీచింగ్ ఏజెంట్‌గా పని చేస్తుంది. చర్మం మృదువుగా, కాంతివంతంగా మారుతుంది. ఒక చెంచా చింతపండు గుజ్జులో టేబుల్ స్పూన్ నిమ్మరసం, అరచెంచా బేకింగ్ సోడా, చెంచా పంచదార కలిపి మంచి స్క్రబ్బింగ్ మిశ్రమాన్ని తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని శరీరంపై మృదువుగా రుద్ది 15 నిమిషాల తర్వాత వేడి నీటితో స్నానం చేయాలి. ఇది మృతకణాలను తొలగించి చర్మాన్ని మృదువుగా మారుస్తుంది. జిడ్డు చర్మం కలవారికి ఇది అత్యుత్తమ స్క్రబ్బింగ్ ప్యాక్‌గా పనిచేస్తుంది. రెండు చెంచాల చింతపండు గుజ్జును తీసుకొని అందులో రెండు చెంచాల టీ డికాషన్ కలిపి బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని దూదిలో ముంచి ముఖంపై అప్లై చేయాలి. 10 నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేయాలి. ఇది చర్మాన్ని రిఫ్రెష్ చేయడంతో పాటు గ్లో పెంచడానికి సహాయపడుతుంది. చింతపండును వంటల్లో మాత్రమే కాకుండా అందం కోసం కూడా ఉపయోగించుకోవచ్చు. దీని సహజమైన రసాయనాల వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. ముఖం మెరుగు కోసం మార్కెట్‌లో లభించే కెమికల్ ప్రోడక్ట్స్‌కు బదులుగా చింతపండు లాంటి సహజ ఉత్పత్తులను ఉపయోగించడం మంచిది. అయితే ఈ ఫేస్ ప్యాక్ ఉపయోగించే ముందు చేతిపై ప్యాచ్ టెస్ట్ చేయండి. అలర్జీ, చర్మం ఎర్రబారడం కానీ కనిపిస్తే వెంటనే ఉపయోగాన్ని ఆపేయాలి. ఇప్పటికే చర్మ సమస్యలతో బాధపడుతున్నవారు ముందుగా డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది.


# ఈ రకమైన సమస్య కనిపిస్తే.. కిడ్నీలు ప్రాబ్లమ్‌లో ఉన్నట్టే..



తొలిఅడుగు, ఆరోగ్యం : అలాగే, పాదాలు, చీలమండ వద్ద వాపు, తక్కువగా శ్వాస తీసుకోవడం, నిద్రలేమి, ఎక్కువగా లేదా తక్కువగా మూత్రవిసర్జన వంటివి మూత్రపిండాల సమస్యలకు సంకేతం అంటున్నారు నిపుణులు. మూత్రపిండాల పనితీరులో ఏదైనా సమస్య ఉంటే, అది తీవ్రమైన కడుపు నొప్పిని కలిగిస్తుంది. కొన్నిసార్లు ఇది మూత్రపిండాల వైఫల్యానికి సంకేతం కూడా కావచ్చు. నేటి మారుతున్న ప్రపంచంలో మనం మన ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడం లేదు. ఒత్తిడితో కూడిన జీవనశైలి కారణంగా అనేక వ్యాధులను మనకు మనమే ఆహ్వానిస్తున్నాము. అంతే కాదు, పోషకాహార లోపం, హార్మోన్ల అసమతుల్యత మొదలైన వాటి కారణంగా పదే పదే అనారోగ్యానికి గురవుతున్నారు. చిన్న వయస్సులోనే బిపి, డయాబెటిస్ వంటి సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దీని కారణంగా చాలా మంది కిడ్నీ సమస్యలను కూడా ఎదుర్కొంటున్నారు. సాధారణంగా, మూత్రపిండాల సమస్యలు రాకముందే శరీరంలో కొన్ని మార్పులు కనిపిస్తాయి. ఈ లక్షణాలలో ఏవైనా కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది. మన శరీరంలోని కీలకమైన అవయవాలలో కిడ్నీలు ఒకటి. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. ఇది శరీరం నుండి వ్యర్థాలు, విషాలను తొలగించి రక్తాన్ని శు ద్ధి చేస్తుంది. అవి మన శరీరంలోని సహజ ఫిల్టర్లు. అన్ని అవయవాల మాదిరిగానే, మన మూత్రపిండాలను కూడా కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. అవి హైడ్రేటెడ్‌గా ఉండేలా చూసుకోవాలి. ఈ మూత్రపిండంలో ఏదైనా సమస్య ఉంటే అది శరీరంలోని ఇతర భాగాలలో సమస్యలను సూచిస్తుంది. ఇలాంటి సమస్యలు చిన్నగా ఉన్నప్పుడే గమనించి పరిష్కరించుకోవాలి. లేకుంటే అవి తరువాత పెద్ద సమస్యగా మారి మూత్రపిండాల వైఫల్యానికి దారితీస్తాయి. మూత్రపిండాల వైఫల్య సంకేతాలు ఉంటే శరీరంలోని ఈ భాగాలలో సమస్యలు కనిపిస్తాయి. మూత్రపిండాలకు సంబంధించిన సమస్య ఉంటే మొదటి లక్షణం నడుము కింది భాగంలో తీవ్రమైన నొప్పి వేధిస్తుంది. మూత్రాశయంలో వాపు పెరిగితే భవిష్యత్తులో అది తీవ్రమైన పరిణామాలకు కారణమయ్యే అవకాశం ఉంది. అలాగే, మూత్రపిండాల్లో రాళ్లు ఉంటే సాధారణంగా గజ్జ ప్రాంతంలో వాపు లేదా సున్నితత్వం అనుభూతి చెందుతుంది. పక్కటెముకల చుట్టూ నొప్పిగా ఉంటుంది. తరచూ వికారంగా ఉండడం, వాంతులు, ఆకలి లేకపోవడం వంటివి కూడా సంకేతాలు. అలాగే, పాదాలు, చీలమండ వద్ద వాపు, తక్కువగా శ్వాస తీసుకోవడం, నిద్రలేమి, ఎక్కువగా లేదా తక్కువగా మూత్రవిసర్జన వంటివి మూత్రపిండాల సమస్యలకు సంకేతం అంటున్నారు నిపుణులు. మూత్రపిండాల పనితీరులో ఏదైనా సమస్య ఉంటే, అది తీవ్రమైన కడుపు నొప్పిని కలిగిస్తుంది. కొన్నిసార్లు ఇది మూత్రపిండాల వైఫల్యానికి సంకేతం కూడా కావచ్చు.

# అమ్మాయిలూ మొదటిసారి ఐబ్రో షేప్ చేయిస్తున్నారా..


తొలిఅడుగు, ఆరోగ్యం : మగువల ముఖంలో కళ్ల తర్వాత అంత అందాన్నిచ్చేవి కనుబొమ్మలు మాత్రమే. కళ్లకు ఎంత ఇంపార్టెన్స్ ఇస్తారో అంతే కేరింగ్ అమ్మాయిలు ఐబ్రోస్ విషయంతో తీసుకుంటారు. రానున్నది పెళ్లిళ్లు, ఫంక్షన్ల సీజన్. కాబట్టి అందరూ బ్యూటీ పార్లర్ల చుట్టూ తిరుగుతుంటారు. వీరిలో తొలిసారి కనుబొమ్మలు షేప్ చేసుకునే వారు కూడా ఉంటారు. అయితే ఈ జాగ్రత్తలు పాటిస్తే మీ ముఖం పాడవకుండా మరింత అందంగా కనపడుతుంది. జనవరి-ఫిబ్రవరిలో చాలా మట్టుకు స్కూల్స్, కాలేజీలకు సంబంధించిన పార్టీలుంటాయి. దీంతో టీనేజ్ అమ్మాయిలు ఎక్కువగా తమ ఐబ్రో షేప్ చేయిస్తుంటారు. తొలిసారి ఇలా షేప్ చేయించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తప్పకుండా తీసుకోవాలి. లేదంటే పార్టీకి వెళ్లే ముందు మీ ్ఖకళాశాలలలో వీడ్కోలు నిర్వహిస్తారు. ముఖం కళ తప్పినట్టుగా మారుతుంది. ఈ పార్టీలను ఎంతో ముఖ్యమైనవిగా భావిస్తుంటారు. అందుకే థ్రెడింగ్ మొదటి సారి చేయించుకునేవారు ఈ పొరపాట్లు చేయకుండా ఉండటం బెటర్. మీరు మొదటిసారి థ్రెడ్డింగ్ చేయబోతున్నట్లయితే ఈ విషయాలను గుర్తుంచుకోవాలి. మీ ముఖం సహజంగానే సున్నితంగా ఉంటుంది. కాబట్టి పదునైన ఐబ్రో థ్రెడ్ కారణంగా అది ఎర్రగా మారుతుంది. ఇది మీకు కొంత అసౌకర్యాన్ని కలిగిస్తుంది. చాలా మందిలో నుదురు భాగం వాచిపోయినట్టుగా కనపడుతుంది. ఈ నొప్పి, వాపు మరీ ఎక్కువగా అనిపిస్తే వెంటనే చేయించుకోవడం ఆపేయాలి. థ్రెడింగ్ నొప్పితక్కువగా ఉండేలా చేసేందుకు ఈ టిప్స్ పాటించండి. మీ చర్మం నుండి ఏదైనా మురికి లేదా నూనెను తొలగించడానికి థ్రెడ్డింగ్ చేసే ముందు మీ ముఖాన్ని కడుక్కోండి. తేలికపాటి స్క్రబ్ ఉపయోగించి చనిపోయిన చర్మాన్ని తొలగించండి. ఇది థ్రెడ్డింగ్ సమయంలో వెంట్రుకలను సులభంగా తొలగిస్తుంది. థ్రెడ్ వేసుకునే ముందు చర్మాన్ని మాయిశ్చరైజ్ చేయండి, తద్వారా అది మృదువుగా మరియు హైడ్రేటెడ్ గా ఉంటుంది. స్క్రబ్బింగ్ చేసిన వెంటనే మీరు థ్రెడింగ్ చేయకూడదని గుర్తుంచుకోండి. స్క్రబ్ చేసిన తర్వాత చర్మం చాలా సున్నితంగా ఉంటుంది. మీరు మొదటిసారి థ్రెడింగ్ చేయబోతున్నట్లయితే, మీకు ఏ రకమైన కనుబొమ్మ ఆకారం కావాలో మీ బ్యూటీషియన్‌కు చెప్పండి. ప్రయోగాలకు పోకుండా ముందు నార్మల్ గా ఉండే డిజైన్ ను మాత్రమే ఎంచుకోండి. లేదంటే మొత్తానికే మోసం ఏర్పడుతుంది. చాలా బేసిక్ గా ఎక్స్ ట్రా హెయిర్ తొలగించి మీ కనుబొమ్మల సహజమైన షేప్ తెలిసేలా ఎంచుకోండి.



థ్రెడ్ వేసే ముందు కనుబొమ్మల చుట్టూ ఉన్న చర్మంపై ఐస్ రుద్దండి. ఇది చర్మాన్ని తిమ్మిరి చేస్తుంది మరియు నొప్పిని తగ్గిస్తుంది. మీ చర్మం చాలా సున్నితంగా ఉంటే, మీరు డాక్టర్ సూచించిన పెయిన్ రిలీఫ్ క్రీమ్‌ను ఉపయోగించవచ్చు. థ్రెడింగ్ చేసేటప్పుడు లోతైన శ్వాసలను తీసుకొని ప్రశాంతంగా ఉండండి. లేదంటే స్కిన్ కట్టయ్యే ప్రమాదముంది.మీ చర్మం చాలా సున్నితంగా ఉంటే, థ్రెడ్డింగ్ తర్వాత తేలికపాటి ఎరుపు లేదా చికాకు ఉండవచ్చు. దీన్ని తగ్గించడానికి, కలబంద జెల్ లేదా రోజ్ వాటర్ రాయండి. ఇది కాకుండా, వాపు తగ్గించడానికి ఐస్ క్యూబ్ ను ఉపయోగించండి. రోజు చివరిలో థ్రెడ్డింగ్ పూర్తి చేయడం మంచిది. ఆ తర్వాత మీరు నిద్రించే సమయం కాబట్టి చర్మానికి విశ్రాంతి ఇచ్చినట్టు ఉంటుంది. మీరు పగటిపూట థ్రెడ్డింగ్ చేస్తే, దుమ్ము, ధూళి కారణంగా సమస్యలను ఎదుర్కోవలసి రావచ్చు. మీరు మొదటిసారి థ్రెడ్డింగ్ చేసినప్పుడు కొంచెం మంట లేదా నొప్పి అనిపించవచ్చు, కానీ ఇది సాధారణం. కాలక్రమేణా, మీ చర్మం ఈ ప్రక్రియకు అలవాటుపడుతుంది.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# స్పెషల్ సాంగ్ వచ్చేది అప్పుడే



తొలిఅడుగు, సినిమా హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ మూవీ రాబిన్‌హుడ్. వెంకీ కుడుముల దర్శకత్వం వహించారు. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలోని రెండు పాటలు ఇప్పటికే చార్ట్‌బస్టర్ హిట్ అయ్యాయి. గురువారం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న థర్డ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. 'ది హాటెస్ట్ సాంగ్ ఆఫ్ ది ఇయర్'గా సిజ్లింగ్ దివా కేతికా శర్మ నటించిన స్పెషల్ సాంగ్ మార్చి 10న విడుదల కానుంది. ఈ ట్రాక్‌లో కేతికా శర్మ అల్ట్రా గ్లామరస్‌గా కనిపించనుంది. ఇది ప్రేక్షకులను, సంగీత ప్రియులను సర్‌ప్రైజ్ చేయబోతోంది. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ లో కేతిక శర్మ గ్లామరస్ లుక్ ఆకట్టుకుంది. బోల్డ్, స్టన్నింగ్ పర్ఫామెన్స్‌లతో ఆకట్టుకునే కేతిక శర్మ ఈ సాంగ్ లో అదరగొట్టబోతోంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రానికి సాయి శ్రీరామ్ బ్యుటీఫుల్ సినిమాటోగ్రఫీని అందించారు. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# కియారాకు ప్రెగ్నెన్సీ.. క్రేజీ మూవీ నుంచి బయటికి




తొలిఅడుగు, సినిమా ప్రస్తుతం ఇండియాలో అత్యంత డిమాండ్ ఉన్న కథానాయికల్లో కియారా అద్వానీ ఒకరు. హిందీతో పాటు తెలుగులోనూ క్రేజీ చిత్రాల్లో నటిస్తూ ఆమె మంచి పాపులారిటీనే సంపాదించుకుంది. చివరగా రామ్ చరణ్‌తో ఆమె నటించిన 'గేమ్ చేంజర్' మూవీ సంక్రాంతికి రిలీజైన సంగతి తెలిసిందే. ఈ సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయినా.. కియారా మాత్రం తన అందచందాలతో బాగానే మెప్పించింది. జూనియర్ ఎన్టీఆర్ ఒక హీరోగా నటిస్తున్న 'వార్-2'తో పాటు 'కేజీఎఫ్' హీరో యశ్ కొత్త చిత్రం 'టాక్సిక్'లోనూ ఆమె కథానాయికగా నటిస్తున్న సంగతి తెలిసిందే.వీటితో పాటు 'డాన్-3' లాంటి మరో క్రేజీ మూవీ కూడా కియారా కమిటైంది. షారుఖ్ ఖాన్ నటించిన 'డాన్', 'డాన్-2' చిత్రాలకు కొనసాగింపుగా రానున్న చిత్రంలో రణ్వీర్ సింగ్ హీరోగా నటించబోతున్నాడు. ఐతే ఈ ప్రాజెక్టు నుంచి కియారా తప్పుకుందన్నది తాజా సమాచారం. రెండేళ్ల కిందట తన 'షేర్షా' కోస్టార్ సిద్దార్థ్ మల్హోత్రాను పెళ్లి చేసుకున్న కియారా.. ఇప్పుడు గర్భవతి అయినట్లు సోషల్ మీడియా పోస్ట్ తో కన్ఫర్మ్ చేసింది ఈ ముద్దుగుమ్మ. చేతిలో ఉన్న సినిమాలను పూర్తి చేసి ఆమె విశ్రాంతికి పరిమితం కానుంది. 'డాన్-2' ఈ ఏడాది ద్వితీయార్ధంలో సెట్స్ మీదికి వెళ్లనుంది. అప్పటికి కియారా నిండు గర్భిణిగా ఉంటుంది. అందుకే ఆ సినిమా నుంచి పరస్పర అంగీకారంతో ఆమె బయటికి వచ్చేసింది. ప్రెగ్నెంట్ కావడంతో ఇంకో రెండు మూడేళ్ల పాటు కియారా సినిమాల్లో నటించే అవకాశం లేదు. 'డాన్-3' అనౌన్స్ చేసినప్పటి నుంచే మంచి హైప్ తెచ్చుకుంది. అమితాబ్ బచ్చన్ బ్లాక్ బస్టర్ 'డాన్'కు రీమేక్‌గా 2006లో వచ్చిన 'డాన్' బ్లాక్ బస్టర్ అయింది.

# నితిన్ సినిమా అప్‌డేట్..



తొలిఅడుగు, సినిమా టాలీవుడ్లో చాన్నాళ్ల నుంచి చర్చల్లో ఉన్న సినిమా.. యల్లమ్మ. 'బలగం' సినిమాతో దర్శకుడిగా అరంగేట్రంలోనే సెన్సేషన్ క్రియేట్ చేసిన కమెడియన్ వేణు రూపొందించనున్న రెండో చిత్రమిది. 'బలగం' రిలీజైన కొన్ని నెలలకే ఈ సినిమా తెరపైకి వచ్చింది. నాని హీరోగా ఈ సినిమా తీయడానికి వేణు రంగం సిద్ధం చేసుకున్నాడు. నిర్మాత దిల్ రాజు సైతం ఈ సినిమాను కన్ఫమ్ చేశాడు. కానీ మధ్యలో ఏమైందో ఏమో.. ఈ సినిమా ముందుకు కదల్లేదు. నాని స్క్రిప్టు విషయంలో సంతృప్తి చెందకపోవడమే కారణమని భావించారు. అంతటితో సినిమా అటకెక్కేస్తుందని అనుకున్నారు. కానీ తర్వాత నితిన్ పేరు తెరపైకి వచ్చింది. దిల్ రాజు బేనర్లోనే ఈ యంగ్ హీరోతో సినిమా చేయడానికి రెడీ అయ్యాడు వేణు. ఎట్టకేలకు ఆ సినిమా పట్టాలెక్కబోతోంది. మరి కొన్ని రోజుల్లోనే చిత్రీకరణ ఆరంభం కానుంది. ఈ నేపథ్యంలో 'యల్లమ్మ' మూవీ గురించి ఓ ఆసక్తికర అప్‌డేట్ బయటికి వచ్చింది. బాలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్లు అజయ్-అతుల్ ఈ చిత్రానికి సంగీతం అందించబోతున్నారట. ఆ స్థాయి సంగీత దర్శకులు.. వేణు డైరెక్ట్ చేయబోయే సినిమాకు పని చేయడం అంటే చాలా పెద్ద విశేషమే. ఈ అప్‌డేట్ బయటికి రాగానే స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ ఎగ్జైట్మెంట్‌తో ఒక పోస్ట్ పెట్టాడు. దర్శకుడిగా హరీష్ తొలి చిత్రం 'షాక్'కు అజయ్-అతుల్ పని చేశారు. డిజాస్టర్ అయిన ఆ సినిమాలో 'మధురం మధురం' పాట పెద్ద హిట్ అయింది. ఆ పాటను కంపోజ్ చేసింది ఈ సంగీత దర్శక ద్వయమే. ఈ విషయం గుర్తు చేసుకుంటూ నోస్టాల్జిక్‌గా ఫీలయ్యాడు హరీష్.

# స్టేజ్ మీద హీరోయిన్ అసహనం



తొలిఅడుగు, సినిమా ఈ నెలలో రిలీజవుతున్న క్రేజీ చిత్రాల్లో 'దిల్ రుబా' ఒకటి. 'క' లాంటి సూపర్ హిట్ తర్వాత కిరణ్ నటించిన చిత్రం కావడంతో దీనిపై మంచి అంచనాలే ఉన్నాయి. మార్చి 14న ఈ చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో ఈ రోజే ట్రైలర్ లాంచ్ చేసింది చిత్ర బృందం. దానికి మంచి స్పందనే వస్తోంది. 'అర్జున్ రెడ్డి'ని పోలిన క్యారెక్టరైజేషన్‌తో కిరణ్ ఆకట్టుకున్నాడు. హీరోయిన్ రుక్సర్ థిల్లాన్ కూడా మెప్పించింది. ఐతే ఈ సినిమా ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో రుక్సర్ స్టేజ్ మీద మాట్లాడిన మాటలు చర్చనీయాంశం అయ్యాయి. ఈ ఈవెంట్లో కొందరు తనను అభ్యంతరకర రీతిలో ఫొటోలు తీయడం ఆమెకు నచ్చలేదు. ఈ విషయం మీద కొంచెం అసహనంతోనే మాట్లాడింది రుక్సర్. తాను అన్ కంఫర్టబుల్‌గా ఉన్నానని చెప్పినా వినకుండా కొందరు ఫొటోలు తీసినట్లు రుక్సర్ వెల్లడించింది. స్టేజ్ మీద టీంతో కలిసి ఫొటోలకు ఫోజులు ఇచ్చినా సరే.. కొందరు మాత్రం అభ్యంతరకర యాంగిల్స్‌లో ఫొటోలు తీశారని రుక్సర్ తెలిపింది. ఇది గమనించి తాను వారించానని.. చాలా మంచిగానే వాళ్లకు ఫొటోలు తీయొద్దని చెప్పానని.. అయినా ఆగకుండా ఫొటోలు తీశారని రుక్సర్ తెలిపింది. 'దిల్ రుబా'లో ప్రేమ గురించి ఎంతో బాగా చెప్పిన సినిమా అని.. తాను కూడా అందరితో ప్రేమగానే మాట్లాడతానని.. అయినా సరే వద్దని వారించినా వినకుండా ఫొటోలు తీయడం ఏంటని రుక్సర్ ఆవేదన వ్యక్తం చేసింది.

# కివీస్‌తో ఫైనల్ తేలికేం కాదు..



తొలిఅడుగు ప్రతిష్ఠాత్మకమైన ఐసిసి వన్డే ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్‌తో పాటు న్యూజిలాండ్ జట్లు ఫైనల్‌కు చేరుకున్న సంగతి తెలిసిందే. ఇరు జట్ల మధ్య ఆదివారం దుబాయి వేదికగా తుది పోరు జరుగనుంది. ఈ టోర్నమెంట్‌లో భారత్, కివీస్‌లు అసాధారణ ఆటతో ఫైనల్‌కు దూసుకొచ్చాయి. సెమీ ఫైనల్లో భారత్ పటిష్టమైన ఆస్ట్రేలియాను మట్టికరిపించి ముందంజ వేసింది. న్యూజిలాండ్ సెమీస్ పోరులో బలమైన సౌతాఫ్రికాను ఓడించింది. రెండు జట్లు కూడా నిలకడైన ఆటతో తుది పోరుకు అర్హత సాధించాయి. ఇలాంటి స్థితిలో ఇరు జట్ల మధ్య జరిగే ఫైనల్ పోరుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇటీవల కాలంలో న్యూజిలాండ్ అద్భుత ఆటతో అలరిస్తోంది. భారత గడ్డపై జరిగిన టెస్టు సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. అంతేగాక సౌతాఫ్రికా, ఇంగ్లండ్, పాకిస్థాన్ వంటి బలమైన జట్లతో జరిగిన సిరీస్‌లలో కూడా జయభేరి మోగించింది. తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీలోనూ ఫైనల్‌కు చేరి సత్తా చాటింది. ఈ పరిస్థితుల్లో ఫైనల్లో భారత్‌కు గట్టి పోటీ ఎదురు కావడం ఖాయంగా కనిపిస్తోంది. లీగ్ దశలో కివీస్‌ను ఓడించినా ఫైనల్లో మాత్రం అలాంటి ఫలితం సాధించడం టీమిండియాకు అంత తేలికేం కాదనే చెప్పాలి. ఐసిసి టోర్నమెంట్‌లలో కివీస్‌కు మంచి రికార్డే ఉంది. ఎలాంటి జట్టునైనా ఓడించే సత్తా కివీస్‌కు ఉందనే విషయాన్ని మరువ కూడదు. భారత్ ఏమాత్రం నిర్లక్ష్యంగా ఆడినా ఫైనల్లో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. మరోవైపు న్యూజిలాండ్ టీమ్‌ను తక్కువ అంచనా వేసే పరిస్థితి లేదు. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే ఆటగాళ్లకు జట్టులో కొదవలేదు. ఓపెనర్లు విల్ యంగ్, రచిన్ రవీంద్రలు ఫామ్‌లో ఉన్నారు. సౌతాఫ్రికాతో జరిగిన సెమీస్‌లో రచిన్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. సీనియర్ ఆటగాడు కేన్ విలియమ్సన్ కూడా జోరుమీదున్నాడు. భారత్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో విలియమ్సన్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. తాజాగా సఫారీతో జరిగిన సెమీస్‌లో సెంచరీతో అలరించాడు. ఈ పరిస్థితుల్లో ఫైనల్లో రచిన్, విలియమ్సన్, యంగ్‌లతో భారత్‌కు ఇబ్బందులు ఎదురయ్యే ఛాన్స్ ఉంది. అంతేగాక గ్లెన్ ఫిలిప్స్, టామ్ లాథమ్, సాంట్నర్, బ్రేస్‌వెల్, మిచెల్ వంటి మ్యాచ్ విన్నర్లు జట్టులో ఉన్నారు. దీంతో ఫైనల్లో భారత్‌కు గట్టి పోటీ ఖాయమనే చెప్పాలి.

## భారత్‌తో పోరు సవాల్ వంటిదే



తొలిఅడుగు ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆదివారం భారత్‌తో జరిగే ఫైనల్ పోరు తమకు సవాల్ వంటిదేనని న్యూజిలాండ్ సీనియర్ క్రికెటర్ కేన్ విలియమ్సన్ పేర్కొన్నాడు. దుబాయి పిచ్‌పై టీమిండియాకు మంచి అవగాహన ఏర్పడిందన్నాడు. భారత్ తన మ్యాచ్‌లన్నీ దుబాయిలోనే ఆడడం వారికి కలిసి వచ్చే అంశమన్నాడు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమతూకంగా ఉన్న భారత్‌ను ఓడించాలంటే తాము సర్వం ఒడ్డి పోరాడక తప్పదన్నాడు. ప్రపంచంలోనే టీమిండియా పటిష్టమైన జట్టు అనడంలో ఎలాంటి సందేహం లేదన్నాడు. ఆ జట్టుతో పోరు ఎప్పుడూ సవాల్‌గానే ఉంటుందన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా ఒక్క మ్యాచ్ కూడా ఓడకుండానే ఫైనల్‌కు చేరిందన్నాడు. ఇలాంటి స్థితిలో టీమిండిచా రెట్టించిన ఆత్మవిశ్వాసంతో ఫైనల్ బరిలోకి దిగుతుందన్నాడు. ఆ జట్టును ఓడించాలంటే తాము అసాధారణ ఆటను కనబరచాల్సి ఉంటుందని విలియమ్సన్ అభిప్రాయపడ్డాడు.

## వన్డేలకు ముష్ఫికర్ గుడ్‌బై



తొలిఅడుగు బంగ్లాదేశ్ వికెట్ కీపర్, బ్యాటర్ ముష్ఫికర్ రహీమ్ వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించాడు. చాంపియన్స్ ట్రోఫీలో బంగ్లాదేశ్‌కు ప్రాతినిధ్యం వహించిన 37ఏళ్ల రహీమ్ తన నిర్ణయాన్ని సోషల్ మీడియా గురువారం వెల్లడించాడు. ”వన్డేలనుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నా.. నాకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. ప్రతిసారి జట్టు కోసం వంద శాతం అంకితభావంతో ఆడా” అని పేర్కొన్నాడు. బంగ్లాజట్టు ఛాంపియన్స్ ట్రోఫీలో గ్రూప్ స్టేజ్‌లోనే నిష్క్రమించిన విషయం తెలిసిందే. 2006లో వన్డేల్లో అరంగేట్రం చేసిన రహీమ్%ౄ% 20ఏళ్లు ఆ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 274వన్డేల్లో 36.42 సగటుతో 7795 పరుగులు చేశాడు. ఇందులో 9సెంచరీలు, 49అర్ధ సెంచరీలు ఉన్నాయి. 94టెస్టులు, 102 టి20లు కూడా ఆడాడు. బ్యాటర్‌గానే కాదు.. కీపర్‌గా కూడా రహీమ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ముష్ఫికర్ తన వన్డే కెరీర్‌లో కీపర్‌గా 297 మందిని ఔట్ చేశాడు. ఆల్ టైం కీపర్ల లిస్టులో సంగక్కర, గిల్‌క్రిస్ట్, ధోనీ, బౌచర్ సరసన ముష్ఫికర్ నిలిచాడు.

## ప్లే-ఆఫ్స్‌కు చేరువలో ముంబయి



తొలిఅడుగు లక్నో: మహిళల ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్) లో ముంబయి ఇండియన్స్ ప్లే-ఆఫ్స్‌కు చేరువైంది. యుపి వారియర్స్‌తో గురువారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో ఆ జట్టు 8పాయింట్లతో రెండోస్థానానికి ఎగబాకింది. తొలుత బౌలర్ అమేలియా కెర్ నిప్పులు చెరిగే బౌలింగ్‌తో చెలరేగడంతో యుపి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 150పరుగులు చేసింది. ఆ లక్ష్యాన్ని ముంబయి జట్టు 18.3ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 153పరుగులు చేసి విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకున్న ముంబయి ఇండియన్స్ జట్టు యుపి వారియర్స్‌ను నామమాత్రపు స్కోర్‌కే పరిమితం చేసింది. అమేలియా కెర్ ఐదు వికెట్లతో విజృంభించడంతో వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 150 పరుగులే చేసింది. ఓపెనర్ జార్జియా వాల్(55) అర్ధ సెంచరీతో రాణించగా.. గ్రేస్ హ్యారిస్(28) బ్యాటింగ్‌లో రాణించారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 74 పరుగులు జోడించారు. హ్యారిస్, వాల్ క్రీజ్‌లో ఉండగా.. వారియర్ భారీ స్కోర్ దిశగా పయనించింది. అయితే 16 పరుగుల వ్యవధిలో వీరిద్దరూ ఔట్ కావడంతో వారియర్స్ కష్టాల్లో పడింది. హ్యారిస్, వాల్ ఔటయ్యాక వారియర్జ్ క్రమంగా వికెట్లు కోల్పోయింది. కెప్టెన్ దీప్తి శర్మ చివరి ఓవర్ వరకు క్రీజ్‌లో ఉన్నప్పటికీ భారీస్కోర్ చేయలేకపోయింది. ఆఖర్లో ఎక్లెస్టోన్ ఓ మోస్తరుగా బ్యాట్‌ను ఝులిపించడంతో వారియర్స్ ఈ మాత్రం స్కోరైనా చేయగలిగింది. పాయింట్ల పట్టికలో వారియర్స్ ఆఖరి స్థానంలో ఉంది. కెప్టెన్ దీప్తి శర్మ(27), వందా దినేశ్(10), ఆఖర్లో సోఫీ ఎక్లెస్టోన్(16) రెండంకెల స్కోర్లు చేశారు. కిరణ్ నవ్‌గైరే, శ్వేతా సెహ్రావత్ డకౌట్లు కాగా.. చిన్నెల్ హెన్రీ 6, ఉమ్రా ఛెత్రీ ఒక పరుగు చేశారు. ముంబయి ఇండియన్స్ బౌలర్లలో అమేలియా కెర్‌తో పాటు హేలీ మాథ్యూస్ రెండు, సీవర్ బ్రంట్, సిసోడియా ఒక్కో వికెట్‌తో రాణించారు. ఛేదనలో ముంబయి ఓపెనర్లు మాథ్యూస్(68)కి తోడు బ్రంట్(37) బ్యాటింగ్‌లో రాణించారు. హర్మన్‌ప్రీత్(4), కెర్ర్(10) నిరాశపరిచినా.. అమన్‌జ్యోత్ కౌర్(12), యాస్టికా భాటియా(10) మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించారు. యుపి బౌలర్లు గ్రేస్ హార్రీస్‌కు రెండు, హెన్రీ, క్రాంతి గౌడ్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ఈ ఓటమితో యుపి వారియర్స్ జట్టు 7 లీగ్ మ్యాచ్‌లు ముగిసేసరికి 4పాయింట్లతో లీగ్ దశలోనే నిష్క్రమించింది.